***RELEASED FROM***
***CPI(M) State Office***
H.No. 27-28-12, Yamalavari Street,
Governor Pet, Vijayawada -2
PH 0866 - 2577202, Fax : 0866-2577203.
E-mail: cpimap@gmail.com

# వామపక్ష పార్టీలు

**ప్రచురణార్థం/ ప్రసారార్థం:**

**విజయవాడ,**

**తేది : 17 నవంబరు, 2020.**

10 వామపక్ష పార్టీల సమావేశం ఈరోజు సిపిఐ(యం) రాష్ట్ర కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు పి.ప్రసాద్ అధ్యక్షత వహించారు. సమావేశం ఈ క్రింది తీర్మానాలను చేసింది.

**(1)** కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ కేంద్ర బిజెపి ప్రభుత్వం పార్లమెంటులో చేసిన చట్టాలకు, కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 26వ తేదీ దేశవ్యాపితంగా కేంద్ర కార్మిక సంఘాలు నిర్వహిస్తున్న పారిశ్రామిక, కార్మిక సమ్మెకు సమావేశం పూర్తి మద్దతు ప్రకటించింది. సంఘీభావంగా రాష్ట్రవ్యాపితంగా పూర్తి సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేసింది.

**(2)** రైతాంగానికి, దేశ ఆహార భద్రతకు తీవ్ర నష్టం కలిగించే వ్యవసాయ చట్టాలను తీసుకొచ్చిన కేంద్ర బిజెపి చర్యలను నిరసించింది. దీనికి వ్యతిరేకంగా దేశవ్యాపితంగా 500 రైతు సంఘాలు ఈ నెల 26వ తేదీన ఇచ్చిన గ్రామీణ సమ్మెను సమావేశం బలపరిచింది. అలాగే 27వ తేదీన ఢిల్లీలోనూ, వివిధ జిల్లా, రాష్ట్ర కేంద్రాల్లో నిర్వహిస్తున్న ఆందోళనా కార్యక్రమాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చింది.

**(3)** నంద్యాల పట్టణంలో ఆత్మహత్య చేసుకున్న అబ్దుల్ సలాం ఘటనకు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు మతం రంగు పులిమి పోలీసు ఆకృత్యాలను బలపర్చడాన్ని సమావేశం ఖండించింది. పోలీసుల దౌర్జన్యానికి ఒక సామాన్య కుటుంబం బలైతే వారి తరపున నిలిచి న్యాయం కొరకు నిలవాల్సిన బాధ్యతను మరచి పోలీసుల దుర్మార్గాన్ని సమర్థిస్తూ బిజెపి అధ్యక్షుడు ప్రకటన చేయడం గర్హనీయం. మతోన్మాద రంగు పులిమే చర్యలను విడనాడాలని వామపక్షాలు విజ్ఞప్తి చేశాయి.

ఈ సమావేశంలో సిపిఐ(యం) నుండి పి.మధు, వై.వెంకటేశ్వరరావు, సిహెచ్. బాబూరావు, సిపిఐ నుండి కె.రామకృష్ణ, జల్లి విల్సన్, సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ నుండి పి.ప్రసాద్, పోలారి, యంసిపిఐ(యు) నుండి శివయ్య, ఖాదర్ భాషా, ఫార్వర్డ్‌బ్లాక్ నుండి పి.వి.సుందరరామరాజు, యస్‌యుసిఐ(సి) నుండి సుధీర్, సిపిఐ(యంఎల్) లిబరేషన్ నుండి హరినాథ్‌లు పాల్గొన్నారు. సమావేశానికి హాజరు కాలేకపోయిన ఆర్ఎస్‌పి, సిపిఐ(యంఎల్), సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ సమావేశం తీసుకున్న నిర్ణయాలకు మద్దతు ప్రకటించాయి.

జె. ప్రభాకర్
**(జె. ప్రభాకర్)**
ఆఫీసు కార్యదర్శి
వామపక్ష పార్టీల తరపున
9490098433